
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 28 । జనవరి । 2024



సోమశిలలో 26.824 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శనివారం సాయంత్రానికి 26.824 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వివిధ కాలువల ద్వారా 3050 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.64,460
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.5,789
మూడు శాతం జీఎస్టీతో	రూ.5,963
నవర (8 గ్రాములు)	రూ.47,704

గరిష్టం/కనిష్టం
31.0 /23.5

వాతావరణం

శనివారం గాలిలో తేమ 68 శాతం ఉంది. ఉష్ణోగ్రతలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఆదివారం ఎలాంటి మార్పులు ఉండబోవని వాతావరణశాఖ తెలిపింది.

న్యూస్‌రీల్

పోలీసు సిబ్బందిని ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్నాం

- గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు



మాట్లాడుతున్న గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు

కావలి: రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీసు సిబ్బందిని సన్నద్ధం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు తెలిపారు. కావలిలోని డీఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎక్కడెక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణకు ఏఏ ప్రాంతాల్లో ఎంతమంది అవసరమవుతారు.. పరిస్థితులు అదుపులో ఉండేందుకు తీసుకోవాల్సిన వ్యూహాత్మక చర్యలపై క్షేత్రస్థాయి సిబ్బందితో చర్చిస్తున్నట్లు తెలిపారు. మద్యం, నగదుపై ప్రత్యేక నిఘా పెట్టడంతోపాటు అక్రమ తరలింపుపై చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులు, ఇతర నేర స్వభావం కలిగిన వ్యక్తులపై ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా గ్రామాల్లో పరిస్థితులపై పూర్తిస్థాయిలో అవగాహన ఏర్పరచుకొని సమస్యాత్మక ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

డీఎస్ఓగా వెంకటరమణ

నెల్లూరు(పొగతోట): శ్రీకాకుళం డీఎస్‌ఓ డి.వెంకటరమణను జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి (డీఎస్‌ఓ)గా నెల్లూరుకు బదిలీ చేస్తూ ఆ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన శ్రీకాకుళం జిల్లాలో డీఎస్‌ఓగా మూడు సంవత్సరాలకు పైగా పనిచేశారు. జిల్లాలో డీఎస్‌ఓగా పనిచేస్తున్న టి.వెంకటేశ్వర్లును కమిషనర్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.


నేడూ విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విద్యుత్ బిల్లులు ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ చెల్లించవచ్చని ఏపీఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్ఈ విజయన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యథావిధిగా పనిచేస్తాయని, ఆయా కేంద్రాల్లో వినియోగదారులు బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

జిల్లా టీడీపీలో వర్గపోరు

ఎన్నికల సమయంలో వలస నేతలకు రెడ్ కార్పెట్

- జెండా మోసిన వారికి పార్టీలో అప్రాధాన్యం
- అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే తీరు
- పొమ్మనలేక పొగబెడుతున్నారని సీనియర్ల ఆవేదన



సాక్షి ప్రతినిధి, నెల్లూరు: నలభై ఏళ్ల రాజకీయ చరిత్ర. పద్నాలుగేళ్ల అధికార అనుభవం. ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న టీడీపీ జిల్లాలో నేల విడిచి సాము చేస్తోంది. అధినేత చంద్రబాబు నాయకత్వంలో ఆ పార్టీ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోంది. దీంతో ఎన్నికలు వచ్చేసరికి పార్టీకి అభ్యర్థులు కరువై పోవడంతో వలస నేతల కోసం అర్రులు చాస్తున్నారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకుని వెన్నంటి ఉన్న వారికి మాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా పొగబెడుతున్నారు. దీంతో జిల్లా టీడీపీ నేతలలో అంతర్మథనం ప్రారంభమైంది. కష్టకాలంలో ఉన్న వారిని కాదని వలస నేతలకు రెడ్ కార్పెట్ వేయడంపై భగ్గుమంటున్నారు.

➡ కావలి నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మాలేపాటికి పార్టీ ఇన్‌చార్జ్ పదవి ఇచ్చి చేతి చమురు వదిలించిన పార్టీ వెంటనే యూటర్న్ తీసుకోవడంతో నియోజకవర్గంలో తమ్ముళ్లు భగ్గుమంటున్నారు. మైనింగ్ మాఫియా డాన్‌గా ఉన్న డీవీ కృష్ణారెడ్డికి దాదాపు టికెట్ ఖరారు చేశారన్న ప్రచారం సాగడంతో తమ్ముళ్లు అధిష్టానంపై గుర్రుమంటున్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు సహజ వనరులను దోచేస్తున్నారంటూ గోలగోల చేస్తున్న టీడీపీ క్యాడర్ సహజ వనరులను కొల్లగొట్టి వేల కోట్లు దోచుకున్న మైనింగ్ డాన్‌కు టికెట్ ఇచ్చే అవకాశం ఉందని తెలియడంతో అవాక్కవుతున్నారు.

➡ ఉదయగిరి టీడీపీలో కూడా వర్గ రాజకీయాలు పరాకాష్టకు చేరుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు నియోజకవర్గ పార్టీ బాధ్యతలు చూస్తున్నారు. కానీ ఉన్న పళంగా చినబాబు సన్నిహితుడినని చెప్పుకుంటూ ఎన్ఆర్ఐ ఒకరు నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు పేరుతో విరివిగా ప్రచారం చేసుకుంటున్నారు. బొల్లినేని వ్యతిరేక వర్గాన్ని కూడగట్టి ఈ దఫా టికెట్ నాదేనంటూ హడావుడి చేస్తుండడంతో పార్టీ ఇన్‌చార్జ్ బొల్లినేనికి తలనొప్పిగా మారింది.

➡ జిల్లాలో టీడీపీలో ఒకప్పుడు హవా నడిపించిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరిస్థితి కూడా ఇప్పుడు దారుణంగా తయారైంది. వరుసగా మూడు దఫాలు ఓటమి చెందిన వారికి ఈసారి టికెట్ లేదని చినబాబు ప్రకటన చేయడంతో సోమిరెడ్డి పరిస్థితి దయనీయంగా మారింది. దీనికితోడు అర్థ, అంగ బలాలున్న వలస నేతల రాకతో ఆయన పరపతి మరింత దిగజారే అవకాశం ఉంది.

➡ నెల్లూరు రూరల్‌లో పార్టీకి అండగా ఉన్న అబ్దుల్ అజీజ్‌ను కాదని వైఎస్సార్‌సీపీ బహిష్కృత ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. మైనార్టీలకు కాదని వలస వాదులకు పెద్దపీట వేసినా చివరకు జనసేన పొత్తుల కుంపటిలో నెల్లూరు రూరల్ జనసేనకు కేటాయిస్తారనే ప్రచారం జోరుగా ఉంది.

➡ ఇక ఆత్మకూరులో ఎన్నాళ్లగానో పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, గూటూరు కన్నబాబులను కాదనుకుని వైఎస్సార్‌సీపీ బహిష్కృత ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డికి పెద్దపీట వేశారు. గతంలో యువగళం పాదయాత్ర నిర్వహణ అంతా ఆయనకే అప్పజెప్పారు. తీరా ఎన్నికల వేళ చేయించుకున్న సర్వేల్లో ఓటమి తప్పదని భావించిన ఆనం ఆత్మకూరు వద్దని సిట్టింగ్ స్థానం వెంకటగిరి ఇవ్వాలని కోరుతున్నారు. దీంతో ఆత్మకూరులో అభ్యర్థి కోసం మరోసారి అన్వేషణ ప్రారంభమైంది.

➡ నెల్లూరు సిటీ నుంచి గత సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన మాజీమంత్రి నారాయణ గడిచిన నాలుగేళ్లుగా ప్రజాక్షేత్రంలో తిరిగిన దాఖలాలు లేవు. ఎన్నికల సమయంలో టికెట్ నాకేనంటూ హడావుడి చేస్తున్నాడు. ఇదే నియోజకవర్గం నుంచి సీటు ఆశిస్తూ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఉన్నారు. తీరా ఎన్నికల సమయంలో టికెట్ ఇతరులు తన్నుకుపోవడంతో నిరాశ చెందుతున్నారు.

➡ కోవూరులో మూడు ముక్కలాట కొనసాగుతోంది. పార్టీని నమ్ముకుని ఉన్న చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డిలు ఎప్పటి నుంచో టికెట్ ఆశించి ప్రతిసారీ భంగపడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తనయుడు దినేష్‌కు సీటు ఇస్తారని ప్రచారం జరుగుతోంది. దినేష్ పార్టీలోని వర్గాలను కలుపుకోని పోయే పరిస్థితి లేదు.

అన్ని నియోజకవర్గాల్లో అదే సీన్

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీకి ఎదురుగాలి వీస్తోంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు పట్టుమని ఇరవై రోజుల వ్యవధి కూడా లేదు. ఓవైపు వైఎస్సార్‌సీపీ ఉత్సాహంతో నియోజకవర్గాల వారీగా అభ్యర్థులను ఖరారు చేసి ఎన్నికల రంగంలోకి దింపింది. వైఎస్సార్‌సీపీని ఒంటరిగా ఎదుర్కోలేని టీడీపీ జనసేనతో జతకట్టి వచ్చినా ఇప్పటికీ అభ్యర్థులను ఖరారు చేయలేక నాన్చుడు ధోరణిలో ఉండడంతో కేడర్ నిరుత్సాహంలో ఉంది. జిల్లాలో పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుండడంతో అధిష్టానం దిక్కుతోచక వైఎస్సార్‌సీపీ బహిష్కృత ఎమ్మెల్యేలను ఆహ్వానించి.. రాజకీయ వలస వాదులకు పెద్దపీట వేసింది. అప్పటి వరకు పార్టీకి అండగా ఉన్న స్థానిక నాయకత్వాన్ని కాదని వలస వాదులకు పెద్దపీట వేయడంతో స్థానిక నాయకత్వం భగ్గుమంటోంది.

బాబుతో చేతులు కలిపిన షర్మిల

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



పొదుపు మహిళలకు వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కును అందజేస్తున్న, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు : టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన పార్టనర్ పవన్‌కల్యాణ్‌తో ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల చేతులు కలిపినట్టు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. శనివారం పొదలకూరులో మంత్రి మాట్లాడుతూ రక్తం పంచుకుని పుట్టిన అన్న జగన్‌ను కాదని షర్మిల శత్రువులతో చేతులు కలిపి స్వయాన సోదరుడిని ఇబ్బందులకు గురిచేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఎంతమంది ఏకమైనా సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఏమీ చేయలేరని, ప్రజలు ఆయన పక్షాన ఉన్నారని తెలిపారు. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడన్నది ఎంత నిజమో.. వైఎస్సార్‌సీపీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తుందన్నది అంతే నిజమని మంత్రి వెల్లడించారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లకు ప్రజల చేతిలో పరాభవం తప్పదన్నారు.

మహిళలకు అండగా జగన్ ప్రభుత్వం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మహిళలకు అండగా నిలిచి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. పొదలకూరులోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో శనివారం 'వైఎస్సార్ ఆసరా' పథకం నాలుగో విడతకు సంబంధించి రూ.8.24 కోట్ల నమూనా చెక్కును డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డితో కలిసి మంత్రి పొదుపు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం నాలుగు విడతల్లో పొదుపు సంఘాల బకాయిలను చెల్లించారని తెలిపారు. పొదలకూరు మండలంలో 1,076 స్వయం సహాయ గ్రూపుల్లోని 10,620 మంది మహిళల ఖాతాల్లో నాలుగు విడతల్లో రూ.33.10 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. రైతులతోపాటు డ్వాక్రా సంఘాలను నిలువునా మోసగించిన చరిత్ర చంద్రబాబుదన్నారు. మోసపూరిత హామీలను ఇచ్చి పబ్బం గడుపుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోలేదన్నారు. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ప్రజలను మోసగించాలనే ఉద్దేశంతో మాయమాటలు చెపుతున్నారని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ నగేష్‌కుమారి, ఏసీ శ్రీనివాస్, ఏపీఎం రోజ్‌మేరీ, ఏఎంసీ చైర్మన్ పెదమల్లు రత్నమ్మ, సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ సోమా అరుణ, ఎంపీటీసీ సభ్యురాలు జి.లక్ష్మీకల్యాణి, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, జేసీఎస్ కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, పెదమల్లు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి

రైతుల ప్రయోజనాలే లక్ష్యం

- డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఇటీవల జిల్లాలో మిచాంగ్ తుఫాన్ సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం స్పందించిన తీరే ఇందుకు నిదర్శనమని డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల మిచాంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు 3, 4 రోజుల్లోనే 80 శాతం రాయితీతో విత్తనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం రైతాంగానికి అండగా నిలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యూరియా కొరత అంటూ కొన్ని పత్రికల్లో అసత్య వార్తలు రాయడంతో రైతులు ఆందోళన పడుతున్నారని, రైతుభరోసా కేంద్రాల్లో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయాలని, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రభుత్వ ప్రయోజనాలు లభించాలంటే ఈ-క్రాప్ తప్పనిసరి అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా యానిమల్ అంబులెన్స్‌లు మన రాష్ట్రంలో ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులకు వ్యవసాయ యాంత్రీకరణపై అవగాహన కల్పించడంతోపాటు వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా వ్యవసాయానికి అవసరమైన ట్రాక్టర్లు, యంత్ర పరికరాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. తొలుత జిల్లాలో వ్యవసాయ, దాని అనుబంధ శాఖలైన ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య, ఇరిగేషన్, సహకార శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి వివరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎం.వి.సుబ్బారెడ్డి, పశుసంవర్ధకశాఖ జేడీ మహేశ్వరుడు, జిల్లా సహకారశాఖ అధికారి సుధాభారతి, వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త యు.వినీత, నాబార్డ్ డీడీఎం రవిసింగ్, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ పి.సుబ్రహ్మణ్యం, వ్యవసాయశాఖ ఏడీలు నర్సోజీరావు, శేషగిరి, ఇరిగేషన్, మత్స్య శాఖల అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైళ్లలో విస్తృత తనిఖీలు

- శబరి ఎక్స్‌ప్రెస్‌లో బిల్లులు లేకుండా తరలిస్తున్న రూ.1.50 కోట్ల విలువ చేసే బంగారం, నగదు స్వాధీనం
- ఆదాయపన్ను శాఖ అధికారులకు అప్పగింత



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న రైల్వే సీఐ భుజంగరావు

నెల్లూరు(క్రైమ్): ఇద్దరు వ్యక్తులు శబరి ఎక్స్‌ప్రెస్‌లో బిల్లులు లేకుండా రూ.1.50 కోట్ల విలువ చేసే బంగారు ఆభరణాలు, నగదు తరలిస్తుండగా రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం బంగారం, నగదును ఆదాయపన్ను శాఖ అధికారులకు అప్పగించారు. నెల్లూరు రైల్వే సీఐ కె.భుజంగరావు శనివారం తన కార్యాలయంలో తనిఖీల వివరాలను వెల్లడించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మద్యం, నగదు అక్రమ రవాణాను కట్టడి చేసేందుకు రైళ్లల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం రాత్రి గూడూరు రైల్వే ఎస్సై కె.కొండపనాయుడు తన సిబ్బందితో కలిసి శబరి ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా ఉన్న తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందిన కన్నన్‌సాయికుమార్, ఎస్.లోగనాథన్‌లను అదుపులోకి తీసుకుని వారి బ్యాగ్‌లను పరిశీలించారు. ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 2.800 కేజీల బంగారు ఆభరణాలు, రూ.10.32 లక్షల నగదును స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు.

లైన్ బిజినెస్ చేస్తూ..

తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందిన కన్నన్ కోయంబత్తూరు సిటీలో రాజరాజేశ్వరి జ్యూయలరీస్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఆయన కుమారుడు కన్నన్ సాయికుమార్ నెల్లూరు పరిసర ప్రాంతాల్లో లైన్ బిజినెస్ చేస్తున్నారు. సాయికుమార్ గత కొంతకాలంగా బిల్లులు లేకుండా పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలను అక్రమ రవాణా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. అతని వద్ద నుంచి 2.065 కేజీల బంగారు ఆభరణాలు, రూ.7,62,520 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ఎస్.లోగనాథన్ కోయంబత్తూరులోని భగద్గీత జ్యూయలరీ దుకాణంలో క్లర్క్‌గా పనిచేస్తున్నాడు. ఆయన వద్ద నుంచి అక్రమంగా తరలిస్తున్న రూ.2.70 లక్షల నగదు, 790 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరి వద్ద స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ.1.50 కోట్ల మేర ఉంటుందని సీఐ కె.భుజంగరావు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బంగారం, నగదును కేసు తదుపరి విచారణ నిమిత్తం ఆదాయపన్ను శాఖ అధికారులకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో పాల్గొన్న ఎస్సై కొండపనాయుడు, సిబ్బంది జి.వెంకటేశ్వర్లు, డి.గణేష్, టి.జయప్రకాష్, సురేష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి
- స్వర్ణాల చెరువులో 5 లక్షల చేపపిల్లల విడుదల


స్వర్ణాల చెరువులో చేప పిల్లలు వదులుతున్న ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తదితరులు

నెల్లూరు రూరల్ : మత్స్యకారుల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని నెల్లూరు ఎంపీ, వైఎస్సార్ సీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం నెల్లూరులోని 35వ డివిజన్‌లో ఉన్న స్వర్ణాల చెరువులో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో 5 లక్షల చేపపిల్లలను వదిలే కార్యక్రమాన్ని ఎంపీ ఆదాల చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత శాఖ అధికారులు తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధి మెరుగుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఇప్పటికే జిల్లాలోని పలు ప్రాంతాల్లో మత్స్యకారుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ స్రవంతి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్ వాసంతి, జిల్లా మత్స్యశాఖ జేడీ ఎం.నాగేశ్వరావు, డివిజన్ అధ్యక్షుడు యాకసిరి శరత్‌చంద్ర, రైల్వే బోర్డు మెంబర్ స్వర్ణా వెంకయ్య, మ్రరిపాడు జెడ్పీటీసీ సభ్యుడు మల్లు సుధాకర్‌రెడ్డి, బీసీ నేత హరిబాబుయాదవ్, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వరరెడ్డి, మత్స్యశాఖ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మ ప్రచార వారోత్సవాలకు విశేష స్పందన

దుత్తలూరు: మండలంలోని నర్రవాడ వెంగమాంబ పేరంటాలు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మ ప్రచార వారోత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం ప్రచార రథం దుత్తలూరు గ్రామానికి చేరుకోగా భక్తులు ఘనస్వాగతం పలికారు. మహిళలు శ్రీవెంగమాంబ అమ్మవారు – గురవయ్య స్వామి దంపతులను కలశాలతో ఆహ్వానించారు. అనంతరం దుత్తలూరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో కుంకుమార్చన, అష్టోత్తర పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామస్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవస్థాన ఉప ప్రధాన అర్చకుడు బెల్లంకొండ పెద్ద భద్రయ్య, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


ప్రచార రథానికి స్వాగతం పలుకుతున్న మహిళలు

నిమ్మ ధరలు

పెద్దవి	: రూ.44
సన్నవి	: రూ.35
పండ్లు	: రూ.20

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 130
లేయర్ (లైవ్)	: 85
బ్రాయిలర్ చికెన్	: 230
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 260
లేయర్ చికెన్	: 145

మహిళా సాధికారితకు పెద్దపీట

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి


లబ్ధిదారులకు వైఎస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, జేసీ కూర్మనాథ్

కోవూరు: రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందని, మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరులోని రుక్మిణి కల్యాణ మండపంలో 'వైఎస్సార్ ఆసరా' పథకానికి సంబంధించిన నగదు చెక్కును పొదుపు మహిళలకు జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్‌తో కలిసి ఎమ్మెల్యే శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ముఖ్యమంత్రి కల సాకారమవుతోందని తెలిపారు. గత నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా పొదుపు మహిళల రుణాలకు సంబంధించిన రూ.255.71 కోట్ల నగదును సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల లబ్ధి పొందాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల సిఫార్సులు లేనిదే అందేవి కావని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులమతాలు, రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హత గల ప్రతి మహిళకు ఇళ్ల పట్టాలు అందజేశామన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వమూ అమలు చేయలేదన్నారు. 'వైఎస్సార్ ఆసరా' 4వ విడతల్లో ప్రయోజనం పొందిన పొదుపు మహిళల ఆనందానికి అవధులు లేవని, 'ఆసరా' నగదు వారి ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడిందని తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో పొదుపు మహిళల రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాటను గాలికి వదిలేశారని గుర్తుచేశారు. చంద్రబాబు మోసాలతో పొదుపు మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పొదుపు మహిళలకు రూ.2 లక్షల వరకు ఎవరి పూచీకత్తు అవసరం లేకుండా రుణాలు అందుతున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కోవూరు ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జేసీ కూర్మనాథ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అలాగే భూ సమస్యల పరిష్కారానికి భూముల రీసర్వే చేస్తోందని తెలిపారు. అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, నల్లపరెడ్డి రజత్ కుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఏపీడీఎల్‌ఏ చైర్మన్ విజయకుమార్, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, డీఏల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

- ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి


పొదుపు మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకుసాగుతోందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏఎస్‌పేటలో 'వైఎస్సార్ ఆసరా' నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి సీఎం జగనన్న చేస్తున్న కృషి ఎనలేనిదని, వారి ఆర్థికాభివృద్ధికి 'వైఎస్సార్ ఆసరా' పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో జెండాలు జత కట్టడమే టీడీపీ అజెండా అని, ప్రజలకు న్యాయం చేయడమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని, వీటిలో ఏది కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. సీఎం జగనన్న ఆశీస్సులతో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలిపేలా కృషి చేస్తానని తెలిపారు. అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధికి 14 సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అక్కచెల్లెమ్మలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఏఎస్‌పేట మండలానికి మంజూరైన రూ.4.71 కోట్ల వైఎస్సార్ ఆసరా చెక్కును పొదుపు మహిళలకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, రాజవోలు సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ చైర్మన్ నారసింహారెడ్డి, పులిమి వెంకటరమేష్‌రెడ్డి, సయ్యద్ సంధానిబాషా, కోటిరెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, ఏసీ వెంకటేశ్వరరావు, ఏపీఎం సతీష్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా రంగడి కల్యాణం



నెల్లూరు(బృందావనం): ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా పప్పులవీధిలోని ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద శ్రీదేవీ, భూదేవీ సమేత తల్పగిరి రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవాన్ని రంగనాథస్వామి దేవస్థాన ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కల్యాణోత్సవం, విశేష పూజలను ఆలయ ప్రధానార్చకులు దొరస్వామి, కిడాంబి జగన్నాథాచార్యులు ఆధ్వర్యంలో జరిపారు. అన్నమాచార్య కీర్తనలను మహేష్ ఆలపించారు. ఈఓ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదరహిత విద్యుత్ డివిజన్‌గా ఆత్మకూరు


అవార్డును అందుకుంటున్న డీఈఈ బి జనార్దన్

ఆత్మకూరు: ఆత్మకూరు విద్యుత్ శాఖ డివిజన్‌కు ప్రమాద రహిత ఉత్తమ డివిజన్ అవార్డు లభించింది. ఈ మేరకు డీఈఈ బి.జనార్దన్ తిరుపతిలో శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. ఏపీఎస్‌పీడీసీఎల్ పరిధిలో పలు విద్యుత్ డివిజన్లలో ప్రమాదాలపై అందిన నివేదికల మేరకు ఆత్మకూరు డివిజన్ ప్రమాద రహిత డివిజన్‌గా ఎంపికైంది. సిబ్బంది అవిరళ కృషితోనే ఇది సాధ్యమైనట్లు డీఈఈ జనార్దన్ తెలిపారు. నిల్ యాక్సిడెంట్ బెస్ట్ డివిజన్‌గా ఆత్మకూరు డివిజన్ ఎంపిక కావడంతో తిరుపతిలోని విద్యుత్‌శాఖ రీజనల్ కార్యాలయంలో చైర్మన్, ఎండీ కె.సంతోష్‌రావు డీఈఈకి అవార్డు అందజేశారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

■ ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు గ్రామీణ నిరుద్యోగ యువతి యువకులకు నాలుగు నెలల కాల వ్యవధిలో కంప్యూటర్ హార్డ్వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, కోర్సులలో ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయం, కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన సర్టిఫికెట్, అర్హతను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించబడును. Nihar Skill Education, Kadapa. Ph: 9063082227, 9966448807 [C-1249531]

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4875]

DISTANCE EDUCATION

■ పారామెడికల్ ఆల్, సిద్ధ, నేచురోపతి, యోగా పంచకర్మ, యునాని ELe.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ ఎప్రైజర్, ఫిషరీ, www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 76832 [V- 2349]

HOME TUTIONS

■ 1to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటివద్దే/మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమీ. 99635 18004 [NA-23077]

REAL ESTATE

■ మాగుంట లేఅవుట్‌లో Flat కాని మైపాడు రోడ్డు నందు Open Plot లేక కట్టిన ఇల్లు అమ్మదలచిన వారు సంప్రదించండి: 63035 92530. [NA-446]

BUILDING CONSTRUCTION

■ నెల్లూరుటౌన్, మైపాడు రోడ్డు, ప్రశాంతి నగర్‌లో బ్యాంక్‌లకు, కమర్షియల్ అవసరాలకు అనువైన 70 అంకణాల గల ప్లాట్లో మీకు నచ్చిన విధంగా బిల్డింగ్ కట్టించి ఇవ్వబడును. 97041 99826, 94419 55522. [NA-10431]

HOUSE FOR SALE

■ కావలి గుర్రంవారివీధిలోని 10 అంకణముల మిద్దెఇల్లు అమ్మబడును. వస్త్ర వ్యాపారులకు అనుకూలమైనది. కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెం : 80083 59432 [V-2348]

■ నెల్లూరు రంగనాయకులపేట లంగర్ కంపెనీ వీధిలో 27అం॥ స్థలంలో 35 అం॥ కట్టుబడి కల ఇల్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 94909 80299, 96037 08640. [NA-2594]

■ బుజ బుజ నెల్లూరు, బాలాజీ కాలనీ అక్షర స్కూలు ప్రక్కన 26 అం॥ స్థలంలో 26 అం॥ల కట్టుబడి 13 అం॥ల ఖాళీ స్థలం కల్గిన 3బెడ్‌రూమ్ డూప్లెక్స్ ఇల్లు అమ్మబడును. 89859 66352. [NA-10431]

FLAT FOR SALE

■ 3BHK East Facing Premium Flat for Sale @Iscon City. 1570 Sft, 100% Vastu. Home Lone Eligible. Con: 99892 57555. [NA-11617]

■ Flats For Sale Aura Pride New Construction at Lecturers Colony Magunta layout North 2BHK 1347Sft and 3BHK 1672 Sft. Further Details Contact: 98855 00474, 99800 05305. [N-785376]

■ గోకుల్ ఇన్‌ఫ్రా వారి రత్నం రెసిడెన్సీ, 2&3 BHK ఫ్లాట్స్ ఫర్ సేల్, రెడీ టు మూవ్ ఫ్లాట్స్,AC నగర్, Opp to BCKC కళ్యాణమండపం, నెల్లూరు-2. సెల్ : 7780357587, 7799347777. [NA-10432]

■ నెల్లూరు లోని చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా వున్న సుజాత అపార్ట్‌మెంట్ నందు 1st ఫ్లోర్‌లో 2 బెడ్ రూం ఫ్లాట్ అమ్మబడును. సంప్రదించండి సెల్: 8696149390. [T-3999]

■ నెల్లూరు బి.వి.నగర్ సంఘమిత్ర స్కూల్ ఎదురుగా ఆధునిక వసతులతో NUDA నిబంధనలను అనుసరించి APRERA నందు నమోదు చేయబడి త్వరలో నిర్మాణము పూర్తి కాబడుతున్న Sanghamitra Homes అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి. 99593 90066, 92472 56585, 94933 09777. [NA-11618]

■ నెల్లూరు పొదలకూరు రోడ్డు నిప్పో సెంటర్ లోని సాయిబాబా గుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Constructions వారు నిర్మిస్తున్న Pride Avenue అపార్ట్‌మెంటు Ready for Occupation 3 BHK, 2 BHK Flats Salesకు కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్: 94402 76429, 93982 29337. [NA-23047]

LAND FOR SALE

■ Newly Constructed Apartment Iskon city Nellore Sale, Ready to Occupy. Loan Facility. Owner Ph: 8142961601 [WB-44757]

■ ఊటీలో అగ్రికల్చర్ ల్యాండ్స్ కొనండి మరియు ప్రతి సంవత్సరం ఎకరానికి 10 లక్షలు, టాక్స్ లేని లీజు ఆదాయం పొందండి. www.ootylands.com ఫోన్: 9944131155 [HA-14062]

■ ధనలక్ష్మీపురం కాకుపల్లి సెంటర్ నుండి 2 km దూరంలో 25 సెంట్లు భూమి అమ్మబడును. (With Farm House) వివరాలకు సంప్రదించండి. : 70362 31356. [NA-23092]

CHANGE OF NAME

I, DURGA PERICHERLA (Old Name) Residents of Flat No.403, Block No.1, Non Teaching Staff Quarters, ACSR Government General Hospital, Dargamitta, Nellore-524004, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as DURGA MUDRABOINA (New Name) W/o. ANJANEYULU PERICHERLA

PLOT FOR SALE

■ Urgent Sale Commercial Site : 80anks DTCP Plot for Sale @ 65,000/- per ank. Podalakur. Contact : 93475 56677, 99080 98799. [NA-23094]

■ NUDA అప్రూవ్డ్ ప్లాట్స్ 10లక్షలు నుంచి 12లక్షలు వరకు ప్లాట్స్ కలవు. వివరములకు సంప్రదించండి: 99630 01803. [N-1249410]

■ నెల్లూరు VRC గ్రౌండ్ ఎదురుగా మహాలక్ష్మమ్మ గుడి దగ్గరలో తూర్పు, పడమర రోడ్ల ఫేసింగ్ 35 1/4 అంకణాల స్థలం అమ్మబడును. సంప్రదించండి : 90141 24919, 93471 06888. [NA-10428]

■ స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజలక్ష్మి, వెంకటరమణ, వసుధ, RK, విజయలక్ష్మి,కావేరి,సిరిలేఅవుట్లలోనిప్లాట్‌లుకొనబడును, అమ్మబడును. సంప్ర: 98494 89529. [NA-10444]

■ నెల్లూరు మాగుంట లేఅవుట్‌లో 33అం॥ స్థలం మెయిన్ బైపాస్ సాక్షి ఆఫీస్ ఎదుట CVR లేఅవుట్ 38 అం॥ స్థలం అమ్మకం. సంప్రదించండి: 76878 77999, 97054 07782. [NA-2592]

■ మనుబోలు ఊరిలో హైవేకి 200 అంకణాల పడమర ఫేసింగ్ కల్గిన కమర్షియల్ ఓపెన్ ప్లాటు అమ్మబడును. అంకణం ధర : 1లక్ష. సంప్రదించండి: 99499 21853, 63037 24464. [NA-23089]

■ అపార్టుమెంట్స్ కట్టుకొనుటకు అనుకూలమైన 110 అం॥ స్థలం మైపాడుగేట్ సెంటర్‌కి దగ్గర అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి: 8309304379. [NA-23083]

■ నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్‌పేట, కోదండరామపురం మహాలక్ష్మీగుడి వీధిలో 20 అం॥లు, ధనలక్ష్మీపురం రాజరాజేశ్వరి నగర్ లేఅవుట్ నందు 20 అం॥ల ప్లాటు అమ్మబడును. 91774 79509. [NA-23069]

■ నెల్లూరు ముత్తుకూరు రోడ్డుకి అతి దగ్గరగా నుడా అప్రూవ్ కల్గిన ఓపెన్ ప్లాట్స్ తక్కువ ధరకే, స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్రదించండి: 94400 46140, 91214 59131. [NA-23085]

■ మా దగ్గర కొన్ని ప్లాట్లు కేవలం 4సం॥లలో డబుల్ రేటుకు అమ్మించబడును. నారాయణరెడ్డిపేటలో NUDAప్లాట్ అం॥ 1.20వేలు, ధనలక్ష్మీపురంలో DTCP ప్లాట్ అం॥ 95వేలు, నరుకూరులో DTCPప్లాట్ అం॥70వేలు, నరసింహకొండలో ప్లాట్ అం॥40-60వేలు.6281411178,9121452347. [NA-6218]

SHOP FOR SALE

■ నెల్లూరు AC సెంటర్‌లో ఆనంవారివీధి నందు 2వ ఫ్లోర్‌లో 700Sft కల్గిన షాపులు అమ్మబడును. సంప్రదించండి: 93464 68298. [NA-23052]

RENT / LEASE

■ నెల్లూరు, బుజబుజనెల్లూరు హైవేకి దగ్గరలో రోడ్డు ప్రక్కన మంచి నీటి బోర్, కరెంట్, కాంపౌండ్ వాల్ గల 133 అంకణాల ఖాళీ స్థలం గోడౌన్లకు, కమర్షియల్ అవసరాలకు లీజు/ బాడుగకు ఇవ్వబడును. సెల్ : 94407 30945, 7042364999. [NA-11634]

FOR SALE

■ Guest House for Sale, Sites area 108 anks, Constr 11 anks, read to use, 40 laks only, Podalakur. Contact : 93475 56677, 99080 98799. [NA-23095]

TO-LET

■ 3 Bed Room Apartment with car Parking for Rent in Neelas Tower, 4th Street, Tyagaraja Nagar, Vedayapalem, Nellore. Contact : 7893364705. [N-1238068]

■ Commercial space at 1st Floor (1800 SFT) for Rent at Brindavanam with Parking.Next to AgrigoldBuilding,Nellore. Contact : 98663 27965. [NA-432]

■ Fully Furnished 11250 Sqft Space Available For Rent in Brundavanam, Nellore. Sutabul for Clinics / Office. Contact 99593 66677, 80749 91375. [NA-1758]

■ 3 BHK House 1 & 2 Floors, near People's Park Harnath puram Call: 9963005979 & 9246433400 [WB-46566]

■ Single Room with Attached Bathroom Fully Furnished AC/TV/Cot Available for Rent 6000/- Per Month. Near Brundavanam, Nellore. Contact: 80749 91375, 99593 66677. [NA-1757]

■ నెల్లూరు మాగుంట లే అవుట్ మినిబైపాస్ రోడ్ ఫేసింగ్‌లోని రిలయన్స్ డిజిటల్ బిల్డింగ్‌లో 3వ ఫ్లోర్ 4000Sft, 4వ ఫ్లోర్ 4000Sft కమర్షియల్ స్పేస్ బాడుగకు కలవు. సంప్ర: 90005 77279. [NA-431]

■ నెల్లూరు పరమేశ్వరి నగర్ వాకర్స్ రోడ్డు భారత్ గ్యాస్ గోడౌన్ ప్రక్కన ఫస్ట్ ఫ్లోర్‌లో 2BHK బాడుగకు ఇవ్వబడును. రైల్వేస్టేషన్,RTC బస్టాండ్‌కు 2కి.మీలు మాత్రమే. సంప్ర: 90329 89110. [NA-446]

■ నెల్లూరు,పొగతోటలో హాస్పిటల్స్, డయాగ్నొస్టిక్ సెంటర్స్, ల్యాబ్‌లకు 3000Sft గల 4అంతస్తుల భవనం బాడుగకు ఇవ్వబడును. సెల్: 99894 82419, +974 70229912 (What's app). [NA-10429]

■ నెల్లూరు RTC దగ్గర, సోనోవిజన్ షోరూం ఎదురుగా 1బెడ్‌రూం, పెద్దహాలు, కిచెన్ గల ఇల్లు బాడుగకు కలదు. సంప్రదించండి: 94900 14745, 63056 42453. [NA-10443]

■ దర్గామిట్ట MG మాల్ ప్రక్కన 1200Sft కల్గిన బిల్డింగ్ మొత్తంగా కాని/విడివిడిగా కాని ఆఫీసులకు, గోడౌన్స్‌లకు అద్దెకు ఇవ్వబడును. Well Furnished Rooms. సంప్ర:81065 84618. [NA-23068]

■ బారకాసు SBI ప్రక్కవీధి, చాకలివీధిలో బ్యాంకులకు, షాపులకు, ఏజన్సీ వ్యాపారాలకు అనుకూలమైన 1500Sft గల గ్రౌండ్ ఫ్లోర్ బాడుగకు కలదు.సంప్రదించండి: 9440777168. [NA-429]

■ మాగుంట లేఅవుట్ కెరింట్ ఆఫీస్ ఎదురుగా కృషి నిలయం అపార్ట్‌మెంట్ నందు 1వ ఫ్లోర్ 2 BHK అన్ని వసతులతో అద్దెకు కలదు. సంప్ర: 9440503157/9493140628 [H-787877]

■ డా॥N.శ్రీనివాసులు రెడ్డి, ఇందిరామనార్ అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (2400 sqft), ఇండేన్ గ్యాస్ లైన్, opp: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. డాక్టర్స్ మరియు ఎంప్లాయిస్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9391024035. [L-822284]

SERVICES

■ బుజ్జీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5289]

■ 100% Natural Quartz - స్ఫటికమాల, స్ఫటిక శివలింగం, స్ఫటిక-నంది, గణేష్, లక్ష్మీ శ్రీయంత్రంతో తాబేలు హోల్‌సేల్ & రిటైల్‌గా మా వద్ద లభించును. సంప్ర: J.P.వినోద్ సింగ్, 9999 జెమ్స్, పొలబూత్ సెంటర్, చిన్నబజార్, నెల్లూరు-1. సెల్: 82477 00122. [NA-421]

BUSINESS OFFER

■ Call centre Service మీ రాజకీయ మరియు వ్యాపార అభివృద్ధి కొరకు సంప్రదించండి. ఫోన్: 8885056571. [H-801655]

RE-WANTED

■ కావలెను. నెల్లూరు రంగనాయకులపేట శ్రీ సోమిశెట్టి వారి కళ్యాణ మండమునకు 160 కెవి జనరేటర్ కావలెను. అమ్మదలచిన వారు సంప్రదించండి : 99898 11722. [NA-5302]

MARRIAGE SERVICES

■ కులపట్టింపు లేదు/రిటైర్డ్ Govt పెన్షనర్స్/ సింగిల్ పర్సన్ /ఎలాంటి భాదర బంధీ, భాధ్యతలులేని, 45 సం॥/ఆపైన, ఆరోగ్యంగల వధువు జీవిత భాగస్వామి కావలెను. ✆ 74161 63403, 94404 04547 [O-192072]

FOOD

■ మిల్లెట్ దోశ పిండి, మిల్లెట్ ఇడ్లీపిండి, కుష్బూ ఇడ్లీపిండి,కారంపొడులు,వెజ్/నాన్‌వెజ్ పికిల్స్ అమ్మబడును. All Home made Products. శ్రీవెంకటసాయి ఫ్లోర్‌షాపి, ఆదిత్య డిగ్రీ కాలేజి ప్రక్కన, చిల్డ్రన్స్ పార్క్ రోడ్, నెల్లూరు. [N-785377]

TOURS & TRAVELS

■ తే 04.02.24 ది నెల్లూరు నుండి రామేశ్వరం యాత్ర- 5 రో, 12.5.24 కాశీ, ఢిల్లీ, హరిద్వార్ యాత్ర 18 రో. ఉ: కాఫీ, టిఫిన్, భోజన వసతులతో. SVSట్రావెల్స్. 94406 91243. [NA-11623]

■ చార్‌ధామ్ రైలు యాత్ర 12.6.24 తేది. 16 రోజులు. టికెట్:32000/-. రామేశ్వరం బస్సు యాత్ర. 6.2.24 తేది. 5రోజులు. టికెట్: 8000/-. కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-23044]

WANTED

■ Wanted Female Telecallers. Qualification : 10th, Work from home. Salary 8k to 15. Contact : 93819 69226. [NA-6217]

■ Wanted Teachers to Teach Play to 5th All Sublects & 6 to 7th English Maths & PET. Contact: 89855 83305. [NA-2595]

■ Required Field Collection Supervisors/Incharges / Executives. Location: Nellore. Fixed Salary + Incentives. ✆ 80193 30603 [B-646]

■ Wanted Computer Operators Qlf: B.Tech / MCA, Sal: 15K. Timings : 8:30AM to 5PM, Year of Passed Out : 2020/2021/ 2022/2023. Contact : 79954 02877. [N-1238087]

■ Wanted Female Telecallers for General Insurance Qlf: Inter & Above, Salary : 10K + Inc. Add : Opp. Sai Baba Temple, Nippo Centre,NLR.Ph: 9043081466, 9505613274. [NA-6222]

■ Wanted Computer Operators Female Qlf: Degree Freshers. Time : 9:30AM to 6:30PM. Location : Nellore town Only. Contact: 72888 03402. 79818 01911. [NA-6220]

■ Kredas Infra Solutions India Pvt Ltd, Nellore. 1.Civil Engineer : Diploma/ B.Tech, 2.Business Executive: Inter/ Degree. Mobile : 90108 81819. [N-1238079]

■ Wanted Female Telecallers for Banking Process. Nellore. Fixed Salary : 10,000 to 12,500. No Targets. Contact Number :91333 13939. [N-1249405]

■ Wanted Tally Accountant's 3no's Above. with Computer Knowledge. Exp : 3 to 5 Years. Sri Durga Foods. Nellore. Contact: 98859 51299. [NA-5299]

■ Paparao High School, K.Uppalapadu, Prakasam Dt. Wanted High School Hindi Teacher & Wardans. Free Food & Accommedation. Good Salary ✆ 7019326579, 8008622210 [O-192156]

■ Veekshith Software Training & Placements Any Degree with 3 Years Gap are Eligible NEW BATCH START (Feb - 05,15,25) 75 day course 100% Placement 9160434496, 9059910164 [WB-46489]

■ రేబాలలో ఇంటర్ స్టూడెంట్‌కి Accounts హోమ్ ట్యూషన్ చెప్పేందుకు టీచర్ కావలెను. శాలరీ : 8000/-. వివరాలకు సంప్రదించండి : 81254 33135. [N-1249407]

■ విజయవాడలో ఇంటివద్దనే వుండి పేషెంట్‌లను /పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం వున్న M/F కేర్ టేకర్స్ / నర్సులు కావలెను. రూమ్+భోజనం + మంచి జీతం ✆ 91608 35559, 78158 35561 [B-623]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్‌టైమ్ మాన్యువల్ రైటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీపేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 9177736926 [G-8471]

■ నెల్లూరు, పొదలకూరు నందు గల కిసాన్ క్రాఫ్ట్ కంపెనీలో పని చేయుటకు డ్రైవర్లు (లైసెన్స్డ్) మరియు ఆఫీస్‌బాయ్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 89781 36062. [N-1238184]

■ కలిగిరి టౌన్‌లో CPR DeMART నందు పని చేయుటకు Male & Female స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Qlf : 10th, ఉచిత వసతి సదుపాయం కలదు. సంప్ర: 62817 20162. [N-1189872]

■ నెల్లూరులోని మా షాపులోకి రిసెప్షనిస్ట్ అమ్మాయి మరియు A/c వర్క్ నేర్చుకొనుటకు అబ్బాయి 30సం॥లోపు కావలెను. Qlf. 10th అనుభవం అవసరం లేదు. సంప్రదించండి: 9700743934. [N-1249409]

■ నెల్లూరు,బృందావనం సెంటర్‌లోని ఫ్లెక్స్ ప్రింటింగ్ లో పని చేయుటకు హెల్పర్స్ & DTP ఆపరేటర్స్ తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన వారికి ప్రాధాన్యత.సంప్ర: 95029 60270, 903205427. [NA-10445]

■ కాంట్రాక్టర్ నందు వంటవారు జీతం: 15-28 వేలు, వాచ్‌మెన్ (భార్యభర్త) జీతం: 22వేలు, వంట వారు - పని వారు (లేడీస్) జీతం: 12-18వేలు,హెల్పర్స్(మగ). సెల్:9177927315. [NA-23093]

■ నెల్లూరులోని మా ఆఫీసులో సంవత్సరం పొడవున పని చేయుటకు పర్మినెంట్ లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ, MBA, 10000 + ఇన్సెంటివ్. సంప్ర: 94407 42621. [NA-6221]

■ Fitness Life GYM లో పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. KVR పెట్రోల్ బంక్ దగ్గర, Tanishq Gold Shop పైన, నెల్లూరు. జీతం: 10 to 15K. సంప్ర: 95818 86603, 82475 44679. [NA-10446]

■ OP,రిసెప్షన్‌లో పని చేయుటకు స్టాఫ్ కావలెను. ఫుల్ టైం (8.30 AM to 8PM) పార్ట్‌టైం (5PM AM to 9.30PM)కస్తూరిబా హాస్పిటల్, సండే మార్కెట్ దగ్గర,పొగతోట,నెల్లూరు. సంప్ర: 94919 22489. [NA-23091]

■ ప్రాజెక్ట్ హెడ్/ప్రాజెక్ట్ మేనేజర్ : బిల్డింగ్స్ + అపార్ట్‌మెంట్స్ కట్టుటలో 10 సం॥ పై అనుభవం గల వారు, ఆఫీస్ అకౌంటెంట్: ఇంటర్/డిగ్రీతో అనుభవం గల వారు కావలెను. 90005 77279. [NA-425]

■ TVS Prime Showroom నందు పని చేయుటకు టెలికాలర్స్, వాటర్ వాష్‌బాయ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 77997 89107, 7799789103. [NA-10438]

■ మా షాపులో పని చేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయ జీతం ఇవ్వబడును. సంప్రదించండి: శ్రీలక్ష్మి టెక్స్‌టైల్స్, ముత్తరాజువారి వీధి, నెల్లూరు. సెల్: 92464 26425. [NA-430]

■ ప్రకృతి ఆయుర్వేద నిలయంకు ప్రచార నిమిత్తం మా వెహికల్‌కి మంచి అనుభవం గల డ్రైవర్ మరియు వర్కర్స్ (M/F) కావలెను. అడ్రస్ : 5వ వీధి, హరనాథపురం, నెల్లూరు. [N-785378]

■ నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో పని చేయుటకు యువతి/ యువకులు & నైట్ డ్యూటీకి యువకులు కావలెను. వివరాలకు సంప్ర: 95501 89885. [NA-6215]

■ నెల్లూరులో SVS Supranavi Edu. Services కి అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. Qlf: Any Degree / B.Tech / MBA. జీతం : 10K. సంప్రదించండి: 8019333933, 9299000033. [NA-10433]

■ సెక్యూరిటీగార్డ్స్ కావలెను. 12గం॥ల డ్యూటీ. జీతం: 12,000/-. 45సం॥ల లోపు వయస్సు ఉండాలి. వివరములకు సంప్రదించండి: 72880 04466, 72880 04477. [NA-11631]

■ లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వేదాయపాళెం, నెల్లూరు. Qlf : B.Com, B.Tech, Any Degree,MS-Office,English Must కావలెను. సంప్రదించండి:7288004466, 7288004477. [NA-11632]

■ విజయ కేర్ హాస్పిటల్, నెల్లూరు నందు పని చేయుటకు నర్సులు(ANM, GNM, Experience, Training), PRO కావలెను. నేరుగా సంప్రదించవలెను. సెల్: 99894 33567. [NA-11633]

■ నెల్లూరులోని మా హోటల్ నందు పని చేయుటకు అనుభవం గల డ్రైవర్, Data Entry Operator (Experience in Tally) కావలెను. వివరములకు సంప్రదించండి:85213 45456. [N-1249404]

■ వర్క్ ఫర్ హోమ్ జాబ్స్. ల్యాప్‌టాప్ ఉండాలి. M/F. హిందీ, ఇంగ్లీష్ నాలెడ్జి కలిగిన టెలికాలర్స్ కావలెను. వయస్సుతో నిమిత్తం లేదు. Vasus జాబ్స్, నెల్లూరు. సంప్రదించండి: 7799966708. [NA-10437]

■ నెల్లూరుటౌన్ బి.వి.నగర్‌లో (ఫ్యామిలికి) వంట పని చేయుటకు లేడీవంటమనిషి కావలెను. 40సం॥ల లోపు. ఆకర్షణీయమైన జీతం కలదు. బి.వి.నగర్ పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత.7675854689. [N-1238075]

■ HDFC Bank Group నందు (Salary) పని చేయుటకు ఉద్యోగ - ఉపాధి అవకాశములు కొరకు మండలాల వారీగా (M/F) కావలెను. (పార్ట్/ఫుల్ టైం). సంప్ర: 96768 64933. [NA-6216]

■ శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్ : కొండాయపాళెం గేట్ ఎదురు వీధి, నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 93815 10177, 89850 48177. [NA-6197]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా యాడ్స్ పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329. [M-1233755]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]

■ డిగ్రీ పూర్తిచేసిన వారికి ప్రముఖ కంపెనీ నందు గొప్ప అవకాశం. Part Time/Full Time. పూర్తి వివరములకు ✆ 81063 65865, 99898 93754 [B-1395]

■ చెన్నై ప్రింటింగ్ కంపెనీ వారికి Bio Plastic Covers Book చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Salary + Incentive Basis మీద ✆ 9840026859 [B-1255338]

■ SUMAN-TV లో కందుకూరు బ్రాంచ్‌లో పనిచేయుటకు కెమెరామెన్స్-03, ఎడిటర్స్-02, న్యూస్ రీడర్స్ (F)-3, ఫోటోగ్రాఫర్స్-2 మొ॥ కావలెను. జీ॥12,000/--18,000/- సం॥ ✆ 6304822377 [O-192076]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇండ్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం. HYD. Ph: 9014885406 [HA-1155]

■ క్యాషియర్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ కీపర్, స్వీట్ ప్యాకింగ్ చేయువారు, సప్లయర్స్, టిఫిన్ మాస్టర్, క్లీనర్స్ కావలెను. శ్రీ దుర్గా హోటల్, ఆత్మకూరు బస్టాండ్ దగ్గర, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు. సంప్ర: 6281149688, 9543758005. [NA-5298]

■ నెల్లూరు,హరనాథపురం మెయిన్‌రోడ్డులో AMR పెట్రోల్ బంకు నందు నైట్‌షిఫ్ట్‌లో పని చేయుటకు యువకులు మరియు టూ వీలర్ ఇంజిన్ ఆయిల్ మార్చుటకు మెకానిక్ కావలెను. సంప్రదించండి: 89852 64143, 94947 97343. [NA-6211]

■ నెల్లూరులో ప్రముఖ సెక్యూరిటీ కంపెనీ తరపున పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (రూ. 12,000),ఫీల్డ్ ఆఫీసర్స్ (రూ.20,000) కావలెను. 12 గం. డ్యూటీ, Q: 10thఆపైన, వ:50 సం.లోపు, అనుభవం ఉండవలెను. ✆ 7680 84 8899. [T-4869]

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239063]

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. ✆ 6301053500, 92814 52828 [B-1255426]

■ సూళ్లూరుపేట ప్రముఖ కాఫీ పరిశ్రమ నందు ప్యాకింగ్ లో పనిచేయుటకు 35సం.లోపు గల ఆడవారు కావలెను. హౌస్ కీపింగ్ లో పని చేయుటకు ఆడ/మగవారు, ఆఫీస్ బాయ్స్ కావలెను. 81427 61777, 92980 11777 [B-1255239]

■ MTB LIFTS SERVICE PVT LTD, కంపెనీ నందు పనిచేయడానికి Sales Staff (Male), లిఫ్ట్ సర్వీస్ స్టాఫ్ (Male), స్టోర్ ఇంచార్జ్ (Femle) కావలెను. Qualification: 10th, Inter, Degree and Diploma, Two Wheeler Compulsary for Male Staff, Contact: 7032134777. [C-777478]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.